

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మార్గశిర సోమవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో అడాప్ట్ ఎ హెరిటేజ్ పథకం కింద ఏవైనా కట్టడాలు ఎంపికయ్యాయా..?



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడాప్ట్ ఎ హెరిటేజ్ (ఎఎహెచ్) 2.0 పథకం కింద ఎంపికైన స్మారక చిహ్నాలు/స్థలాల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం లోక్‌సభలో ఈ మేరకు అడాప్షన్ ఆఫ్ హెరిటేజ్ పథకంపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. అడాప్షన్ ఆఫ్ హెరిటేజ్ పథకం ప్రారంభమైనప్పటి నుండి దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న స్మారక చిహ్నాలు/స్థలాల వివరాలపై ఆరా తీశారు. రాష్ట్రాల వారీగా, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వారసత్వ పథకం కింద ఖీఆసక్తి వ్యక్తీకరణ పొందిన వాటి వివరాలు కోరారు. అలాగే రాష్ట్రంలో ఆదర్శ స్మారక్ పథకం కింద ఉన్న స్మారక చిహ్నాల జాబితాను పొడిగించే ఆలోచన ఉందా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అడాప్ట్ ఎ హెరిటేజ్ (ఎఎహెచ్) 2.0 కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఏ రక్షిత స్మారక చిహ్నాన్ని ఎంపికచేయలేదని సమాధానమిచ్చారు. ఎఎహెచ్ 2.0 కార్యక్రమం ద్వారా పర్యాటకుల అనుభవాన్ని మెరుగుపరిచి సరైన వసతులు కల్పించేలా అభివృద్ధి చేస్తారన్నారు. సందర్శకులకు స్నేహపూర్వక వాతావరణం అందించేలా, రక్షిత స్మారక చిహ్నాల వద్ద వివిధ సౌకర్యాలను అభివృద్ధి చేస్తారన్నారు. ఒకవేళ ఏదైనా స్మారక చిహ్నాలు, లేదా ప్రాంతాలను ఈ పథకం కింద ఎంపిక చేయాలంటే సంబంధిత రాష్ట్రాలు లేదా సంస్థలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. స్మారక చిహ్నాల రక్షణ ప్రతిపాదనలను పరిశీలించడం అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రస్తుతానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలాంటి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. వన్‌ఎమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా పర్యాటక సౌకర్యాల పెంపుదల కోసం మొత్తం 100 ఆదర్శ స్మారక ప్రాంతాలను గుర్తించినట్లు కేంద్రమంత్రి సమాధానమిచ్చారు.

## అనుమతులు ప్రకారం లేని నిర్మాణాలను తొలగించండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు ప్రకారం లేకుండా జరుగుతున్న నిర్మాణాలను, అనధికార కట్టడాలను గుర్తించి తొలగించాలని కమిషనర్ సూర్యతేజ పట్టణ ప్రణాళికావిభాగం అధికారులను ఆదేశించారు పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక బాలాజీ నగర్, మూలాపేట, వాకర్స్ రోడ్డు ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్న భవనాలను కమిషనర్ తనిఖీ చేశారు. భవనాల నిర్మాణాలకు సంబంధించి అనుమతుల పత్రాలను కమిషనర్ పరిశీలించారు. ప్లాన్ ప్రకారం నిర్మాణం జరగాలని, నిబంధనలకు విరుద్ధంగా అదనపు నిర్మాణం జరిపితే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తప్పనిసరి అని, అనుమతులు లేకుండా ఏలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు. అనంతరం ప్రధాన కాలువల పూడికతీత పనులను కమిషనర్ పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో కాలువలు వ్యర్థాలతో నిండిపోయి ప్రవాహానికి అడ్డంకిగా నిలవడాన్ని గుర్తించిన కమిషనర్ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. సంబంధిత శానిటేషన్ విభాగం సిబ్బంది నిరంతరం డ్రైను కాలువలను పరిశీలించి సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. బట్వాడి పాలెం కూడలిలో నూతనంగా నిర్మించిన స్వచ్ఛ మరుగుదొడ్లను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో యస్.ఈ. రామ్మోహన్ రావు,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్, సచివాలయ వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిరిపురం మృతుల కుటుంబాలను పరామర్శించిన



**కావలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో రోడ్డుప్రమా దంలో మృతి చెందిన మృతుల కుటుంబాల్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంక టకృష్ణారెడ్డి పరామర్శించారు. సోమవారం సిరిపురం గ్రామానికి వెళ్లారు. మృత దేహాలపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.తుళ్లూరి సురేష్ నివాసంవద్ద హృదయ విదారక సన్నివేశాన్ని చూసిన ఎమ్మెల్యే చలించిపోయారు.సురేష్, వనిత దంపతుల పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లలను అక్కునచేర్చుకు ని ఓదార్చారు. మృతుల కుటుం బాలకు ప్రభుత్వంనుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసు కుంటామని ఎమ్మెల్యే తెలిపారు. పిడుగురాళ్లవద్ద జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో మృతిచెందిన తుళ్లూరి సురేష్, తుళ్లూరి వనిత, ఏబులు, తాతా పెద్దతిరుపతయ్య కుటుంబాలని ఎమ్మెల్యే దగుమాటి ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అక్కడికక్కడే ఆర్థికసహాయం అందచేశారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## నాకు రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబే : మాదాసు



**కలువాయి, డిసెంబర్ 9, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ నన్ను ఆదరించి శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించి నాకు రాజకీయ బిక్షపెట్టింది కూడా అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడే అని మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం స్పష్టం చేశారు. కుల్లూరులో మాదాసు నివాసంలో సోమవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ఎంఎల్‌సిగా నియమితులైన తరువాత ఆ పార్టీ సిద్ధాంతాల మేరకు పని చేశానని ప్రజాక్షేత్రం లో తాను చేసిన సేవలను గుర్తు చేశారు. అదే క్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్‌తో కూడా రెండుసంవత్సరాలు పాటు తన రాజకీయ ప్రయాణాన్ని కొన సాగించానని అన్నారు. ఆయన చూపించిన ఆదరణ ఎంతో సంతృప్తికరంగా ఉన్నిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలకు ఎంతో సంతృప్తికరంగా ఉందని అన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో తనతోపాటు రాజకీయ ప్రయాణం చేసిన అన్ని మండలాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు అభిమానుల అభిప్రాయాల మేరకు కూటమి ప్రభుత్వానికి మద్దతును తెలియపరిచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మాదాసు తెలిపారు. ఈకార్యాచరణకు ముందుగా జనసేన అధ్యక్షులు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణను అదే విధంగా మంత్రి నారాలోకేష్ ,ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తరువాత రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు. అదే విధంగా మండలంలోని కుల్లూరు పంచాయితీలోని ప్రజలకు మాదాసు కుటుంబసభ్యులు అందిస్తున్న సేవలకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరవలేమని ఇందుకు వారికి ఎల్లప్పుడు మాకుటుంబసభ్యులు రుణపడి ఉంటామని మాదాసు గంగాధరం తెలిపారు.

## అర్జీల పరిష్కారంపై సత్వరం స్పందించండి

### అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కార్తీక్

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 256 అర్జీలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై సత్వరమే స్పందించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వెంకటేశ్వరపురం ఉర్దూ పాఠశాలలో టీచర్‌ను నియమించాలి నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం ఉర్దూ పాఠశాలలో టీచర్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు జేసీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి ఉపాధ్యాయులు లేక పాఠశాల సక్రమంగా జరగడం లేదని, పాఠాలు బోధించేవారు లేక విద్యాబోధన కుంటుపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉర్దూ టీచర్‌ను నియమించాలని వారు కోరారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 12వ డివిజంలో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి నెల్లూరు రూరల్ మండల పరిధిలోని 12వ డివిజన్ బీవీ నగర్ ప్రాంతంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు జేసీకి వినతిపత్రం అందించారు. తమ ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే దొరతోపు ప్రాంతంలో పెన్నా పొర్లుకట్ట భారీవర్షాలకు పొంగితే ఇళ్లన్నీ నీటిమునిగి ప్రజలు అవస్థలు పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 256 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 256 అర్జీలు వచ్చాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 130, మున్సిపల్‌శాఖకు సంబంధించి 22, సర్వేకు 12, పంచాయతీరాజ్‌శాఖకు 17, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ కు తెలియజేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ సూచించారు . నగర వ్యాప్తంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టే కార్యక్రమం వేగవంతం చేస్తున్నామని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో ప్రకాశవంతమైన వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను నియంత్రించడంలో భాగంగా ఇప్పటివరకు సుమారు 150 పశువులను గోశాలకు తరలించామని, రోడ్లపై పశువులను వదిలేస్తే తప్పనిసరిగా తరలిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 08612356777-08612316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ -8, హౌసింగ్-8, రెవెన్యూ -1, పబ్లిక్ హెల్త్-1, టౌన్ ప్లానింగ్-12, మొత్తం 30 ఫిర్యాదు లను అందుకున్నారు. పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇం జనీరింగ్ ఎస్.ఈరామ్‌మోహన్‌రావు, ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, మే నేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభా గాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీకి వినతుల వెల్లువ



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ బాధితుల నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో అయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి. వేదాయపాలెం పరిధికి చెందిన మహిళ, తన భర్తను పఠాన్ బాబు అనే వ్యక్తి చంపగా, పోలీసులు కేసు నమోదు చేసి, జైలుకు పంపగా, నన్ను కేసు వాపసు తీసుకోవాలని, లేకపోతే తనను తన పిల్లలను చంపుతామని పఠాన్ బాబు బంధువులు బెదిరిస్తున్నారని, వారి వల్ల తమకు ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని కోరగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని నగర డి.ఎస్.పి ని ఎస్పీ ఆదేశించారు. కొండాపురం పరిధికి చెందిన మహిళను, అదేప్రాంతానికి చెందిన బాబు అనే వ్యక్తి పరిచయం పేరుతో ఫోన్ ను ట్రాప్ చేసి, ఎవరితో మాట్లాడినా బెదిరిస్తూ, యాసిడ్ పోస్తానని వెంటపడి వేధిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామ ని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ వేదిక కార్యక్రమంలో డిటిసి డిఎస్పి గిరిధర్ రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బి సీఐ వెంకటేశ్వరరావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**నెల్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ దంత వైద్యశాల సంచార వాహనంలో దంత వైద్య పరీక్షలను నిర్వహించారు. చిన్న పిల్లలలో దంత సంరక్షణకు నారాయణ చిన్నారి చిరునవ్వు పథకం చక్కటి భరోసాను ఇస్తుందని నారాయణ దంత వైద్యశాల డీన్ డాక్టర్ నవ్వుల శివకుమార్ అన్నారు. సోమవారం నారాయణ చిన్నారి చిరునవ్వు పథకం ప్రారంభోత్సవ శిబిరాన్ని మొదటిగా నెల్లూరు రూరల్ మండలం, వావిలేటిపాడులోని ఎంపీపీ(ఉర్దూ) పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులకు నారాయణ సంచార వాహనంలో దంత పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్వుల శివకుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు దంత సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన చిన్నారులకు అవసరమైన నారాయణ దంత వైద్యశాలలో ఉచితంగా వైద్య సేవలను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు ఆహారం తినిన తర్వాత నోటిని ఎలా శుభ్రం చేసుకోవాలి, చాక్లెట్స్, ఐస్ క్రీమ్, ఇతర తీపి పదార్థాలతో పాటు భాగా గట్టిగా ఉన్న పదార్థాలు తినడం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా, విద్యార్థులందరికి చిన్న పిల్లల దంత వైద్యులచే పరీక్షలు జరిపి, దంత వ్యాధులను గుర్తించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల అనుమతితో నెల్లూరు లోని నారాయణ దంత వైద్యశాలలో ఉచితంగా వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి ఉచితంగా టూత్ బ్రషింగ్ కిట్స్ కూడా అందించడం జరిగింది. జిల్లాలో మొట్టమొదటిసారిగా సంచార దంత వైద్యశాల వాహనాన్ని అందుబాటులోనికి తీసుకువచ్చినందుకు నారాయణ యజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంచల కార్తీక్, కనమర్లపూడి సాయికిరణ్, ఆళ్ల అంజలి కీర్తన, రెడ్డి శ్రావ్య, చేబ్రోలు అఖిల, సాగిలి లహరి, భవ్య, రాజేంద్ర, పీఆర్వో దిలీప్, డెంటల్ అసిస్టెంట్ శశికళ పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త** పాలన చేతకాక, మాపై నిందలు వేస్తున్నారు ధాన్యం సేకరణ, మద్దతు ధర రెండూ లేవు :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరులో వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ కూటమి పాలనలో ధాన్యం సేకరణ జరగడం లేదు రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదు రూ. 1480 కోట్లు దళారుల జేబుల్లోకి పోయే ప్రమాదం ఉంది మా హయాంలో రూ.65 వేల కోట్ల ధాన్యం కొనుగోలు చేశాం చంద్రబాబు హయాంలో ఆ మొత్తం రూ.40 వేల కోట్లే :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. ఉచిత పంటల బీమాను కూడా చంద్రబాబు ఎత్తేశారు. దిగిపోతూ రూ.960 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టిపోయారు రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలపై నోరు మెదపరే? ఈ- క్రాపింగ్ విధానం ఎత్తేసి రైతుల మెడకు ఉరి బిగించారు. ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని, రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతోందని సీఎం చంద్రబాబు చెబితే.. ఈరోజు కొన్ని పత్రికలు మాత్రం మాట మార్చి అవకతవకలు, తప్పులు జరుగుతున్న మాట వాస్తవమే కానీ, అవి గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అంటూ వారి చేతకానితనాన్ని తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. చిత్తశుద్ధితో పని చేసిన సీఎం జగన్ అయితే, ప్రెస్‌మీట్ల సీఎం చంద్రబాబు, ఏమీ చేయకుండానే ఆహా ఓహో అని తన భుజాలు తానే తట్టుకుంటున్నాడు. - జగన్ సీఎంగా ఉండగా బస్తాకు నిర్ధారించిన ధర కన్నా అదనంగా అందుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ నేడు చంద్రబాబు పాలనలో కనీస మద్దతు ధర కూడా రైతులకు దక్కని పరిస్థితి నెలకొంది. రైతుల కష్టాన్ని దళారులు, మిల్లర్లు కలిసి భోంచేస్తున్నారు. కానీ ఆ నెపాన్ని మాత్రం మాపై నెడుతున్నారు. చంద్రబాబు ప్రాధాన్యం రైతులు కాదు. ఆయన మనసంతా రాజధాని అమరావతి నిర్మాణంపైనే ఉంది. వేల కోట్ల అప్పులతో పనులు చేసి, అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలనేది చంద్రబాబు తపన. జగన్ హయాంలో పంట వేసిన వెంటనే ఏ పంట వేశారో చూసి ఈ-క్రాపింగ్ చేశాం. ఈ క్రాప్‌లో వచ్చిన దాని ప్రకారం ఆర్బీకేల ద్వారా కొనుగోలు ప్రక్రియ చేపట్టాం. పంట దిగుబడికి ఎప్పుడొస్తుంది? గిట్టుబాటు ధర కల్పించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై చక్కని ప్రణాళిక రూపొందించే వాళ్లం. అలాగే ఎప్పటికప్పుడు సీఎం సమీక్షలు నిర్వహించే వారు కాబట్టే రైతులు బ్రహ్మాండంగా గిట్టుబాటు ధరలకు ధాన్యం అమ్ముకోగలిగారు. రైతులకు ఇబ్బందులు లేకుండా 21 రోజుల్లో డబ్బులు అకౌంట్లలో జమ చేసే వాళ్లం. అలాంటిది ఈరోజు ధాన్యం కొనుగోళ్లకే రైతులు నెలల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ క్రాప్ కి ఎప్పుడైతే కూటమి ప్రభుత్వం మంగళం పాడిందో ఆ క్షణమే రైతులకు ఉరి బిగుసుకుంది. ఇవీ వాస్తవ గణాంకాలు: - జగన్ హయాంలో 2019-24 మధ్య ధాన్యం కొనుగోళ్లు 18 లక్షల టన్నులు తగ్గిందని చంద్రబాబు కట్టుకథలు అల్లుతున్నారు. కానీ, వాస్తవాలు చూస్తే ధాన్యం సేకరణ నుంచి అమ్మకం వరకు అన్ని విభాగాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం మెరుగ్గా పని చేసిందని మా దగ్గర ఉన్న లెక్కలే తెలియజేస్తున్నాయి. - ధాన్యం సేకరణ చెల్లింపులకు సంబంధించి 2014-19 మధ్య, టీడీపీ ప్రభుత్వ హయాంలో 17.94 లక్షల రైతుల నుంచి 2.65 కోట్ల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, వారికి రూ.40,236 కోట్ల పైకం చెల్లించారు. అదే 2019-23 మధ్య వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 37.70 లక్షల రైతుల నుంచి 3,40,24,000 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి పైకంగా రూ.65,255 కోట్లు చెల్లించడం జరిగింది. ఇంకా టాటా కన్సెల్టెన్సీ సర్వీస్‌ను నియమించుకుని ఆర్బీకే సెంటర్లను వినియోగించి జీఎల్టీ (గన్నీ బ్యాగ్స్ లేబర్ ట్రాన్స్‌పోర్ట్) విధానం ద్వారా రైతుల ముందే శాంపిల్ల సేకరణ చేయడం, వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా గన్నీ బ్యాగులు ఇవ్వడం, రవాణా వాహనాల కేటాయింపు, హమాలీలు .. అన్నీంటా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించగలిగామన్నారు. ఇంకా ఏమేం చేశామంటే.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఉచిత పంటల బీమాను కూడా ఎత్తేశారు. మా హయాంలో రైతుతో సంబంధం లేకుండా ఈ-క్రాప్ అయిన వెంటనే పంటల బీమా మొత్తాన్ని ప్రభుత్వం ద్వారా చెల్లించాం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఇబ్బందులున్నాయని తెలియడంతో దాన్నుంచి వైదొలిగి రైతు వాటా, కేంద్రం వాటా, రాష్ట్రం వాటా మొత్తం మేమే భరించాం. ఈ ఘనత నాటి సీఎం జగన్‌కే దక్కుతుంది. ఇంకా చంద్రబాబు దిగిపోతూ ఎగ్గొట్టిపోయిన ధాన్యం బకాయిలు రూ.960 కోట్లు కూడా చెల్లించాం. ఇప్పుడేం జరుగుతోంది?: ఈ ప్రభుత్వంలో తుపాన్‌లు, వరదలొచ్చినా కనీసం ముఖ్యమంత్రి కానీ, మంత్రి కానీ సమీక్ష నిర్వహించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు రూ.1720 ఏ రైతు అందుకున్న దాఖలా లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పౌర సరఫరాల శాఖ మంత్రిని రైతులు ఎన్నిసార్లు కలిసినా వారి బాధలు తీరడం లేదు. ఒక్కో బస్తా మీద రైతు రూ.325 నష్టపోతున్నాడు. అలా ఈ సీజన్‌లో రూ.1,480 కోట్లు రైతులకు చెందాల్సిన డబ్బు దళారుల జేబుల్లోకి పోయే ప్రమాదం ఏర్పడింది. దళారులు దోచుకు పోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల వాస్తవ పరిస్థితి గుర్తించి, అది సజావుగా జరిగేలా చూడాలి. రైతులకు తప్పనిసరిగా ఎమ్మెస్పీ దక్కేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుల సమస్యలపై ఈనెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేసి అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కరేడు బాలికలు ఎంపిక



**ఉలవపాడు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలోని పాతాళం వెంకట సుబ్బయ్యశ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు బాలికలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఈనెల 7వ తేదీ నుండి ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో జరుగుతున్న 71వ రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ టోర్నమెంట్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళల జట్టుకు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జాతీయ క్రీడాకారిణి కుమారి నిరీష, వాయుల రోహిణి ప్రాతినిద్యం వహిస్తున్నారు. గత నెలలో సింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళల జట్టు ఎంపిక పోటీలలో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరక్టర్ ఒగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కాటా బత్తిన కృష్ణ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం పొంచి ఉన్న అంటువ్యాధులు





**బిట్రగుంట డిసెంబర్ 9 ప్రభాతవార్త : బోగోలు** మండలంలోని గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెత్తాచెదారం పేరుకుపోయి శుభ్రపరచకపోవడంతో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది దీంతో దోమలువృద్ధిచెంది మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు పొంచి ఉన్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం శుభ్రపరచడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లో పొడి చెత్త,తడి చెత్త గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా ప్రోగు చేసి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలకు తరలించాల్సి ఉండగా సేకరించిన చెత్తాచెదారాలు బహిరంగ ప్రదేశాల్లో గుట్టలు గుట్టలుగా పోసి ఉంచుతున్నారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద లక్షలాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిర్వీర్యం చేశారు. ఎక్కడ కూడా సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూర్చిన దాఖలాలు లేవు. పంచాయతీల్లో పారిశుధ్యాన్ని పర్యవేక్షించే ఈఓపిఆర్డీ తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పంచాయతీల్లో వీరాజ మహర్షి లేకపోవడంతో పంచాయతీ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మురుగు కాలువలు శుభ్రపరిచే వారు లేకపోవడంతో మురుగునీరు నిలబడిపోయి దుర్గంవెదజల్లుత్తు న్నా యి. మురుగు కాలువలు శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లిన పాపాన పోలేదు. ఇకనైనా ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### తెదేపా కార్యకర్తను పరామర్శింన ఎమ్మెల్యే



**బిట్రగుంట డిసెంబరు 9 ప్రభాతవార్త** బోగోలు మండ`లం కోవూరు పల్లి అంబేదర్ నగర్ కి చెందిన టీడీపీ కార్యకర్త అమూల్ సాల్మన్ ప్రమాదవశాత్తు మిషన్ లో పడి పొట్ట కట్ అవటంతో కావలి పట్టణం ఆనంద్ మ ల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆపరేషన్ చేసుకొని కిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం హాస్పిటల్ కెళ్ళి పరామ ర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి గురిం తెలుసుకు న్నారు.కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు...

## పిఎంఎస్ఎంఏ కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఖాదరవల్లి



**పొదలకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** పాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంను అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఖాదరపల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న గర్భవతులు అందరికి వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రయోగశాలకు పంపగా రక్తనమూనాల ద్వారా అన్నీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులను ఉద్దేశించి అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఖాదరపల్లి మాట్లాడుతూ సలహాలు సూచనలు, ఆహార నియమాలు, వైద్య పరీక్షల విశిష్టత, ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రల ప్రాముఖ్యత, రెగ్యూలర్ వైద్య పరీక్షల, గవర్నమెంటు ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు గూర్చి హై రిస్క్ గర్భవతులు ప్రసవాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధేశించుకుని సాధించుకోవాలి



**ఉలవపాడు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉలవపాడు నందు ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ వల్లూరి వెంకటేశ్వర్లు విద్యార్థులకు పరీక్షలలో ఎలా ప్రిపేర్ అయ్యి మంచి మార్కులు తెచ్చుకోవాలి, జీవితంలో మంచి ఉద్యోగంలో స్థిర పడాలంటే గోల్ ఎలా సెట్ చేసుకోవాలి, గోల్ రీచ్ అవ్వటానికి ఎలా శ్రమించాలి అన్న విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపిచంద్, ప్రకాష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వరదాపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పొదుపు, సైబర్ క్రైమ్స్ పై అవగాహన




**పొదలకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సైబర్ నేరస్తుల నుంచి వచ్చే ఫేక్ మెసేజ్, కాల్స్, లింకుల స్క్యామ్స్ నుంచి జాగ్రత్త వహించాలని మహమ్మదాపురం క్లస్టర్ సీసీ చిట్టేటి ఇందిరమ్మ అన్నారు. సోమవారం తాటిపర్తి పంచాయతీ పరిధిలోని వరదాపు రం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాల ని ట్రీస్ స్వచ్ఛంద సేవ సంస్థ సెక్రటరీ షేక్ అహ్మద్‌తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవల పై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన గోడపత్రికలు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్స్ ఎ.చంద్రశేఖర్ ,కె.వెంకటేశ్వర్లుబమాట్లాడుతూ పొదుపు అవసరం , సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షులు మునెమ్మ, బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## స్వంభూలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**విడవలూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మండల కేంద్రం యలగాలమ్మ గుంట పరిధిలో వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వభూలి ంగేశ్వరస్వామి సోమవారం సందర్భంగా విశేష పూజ నిర్వహించారు. స్వామివారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం పూల అలంకరణ అలంకరించడంతో స్వామివారు భక్తులకు పరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు, భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఎంపులూరు సుధాకర్,రాజేశ్వరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## కబ్జాదారుల నుండి భూమిని కాపాడండి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అక్క రాజు వారి కండ్రిక గ్రామ రైతులు తమ గ్రామ ప్రజావసరాలకు రైతులకు పశువు మేతకు ఉపయోగపడుతున్న 900 ఎకరాలు ఇనాం భూమిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకున్నారని జాయింట్ కలెక్టర్ కార్తిక వినతి పత్రం అందించారు ఉన్నారు 400 కుటుంబాలు సాగుచేసుకొని ఉన్నారు 400 కుటుంబాలు సాగుచేసుకొని సాగించుకునే ఉన్నారు 400 కుటుంబాలు సాగుచేసుకొని ప్రజా అవసరాలకు పశువుల మేతకు ఉపయోగించుకుంటున్న సర్వేనెంబర్ 257 260 సర్వేనెంబర్ 257 260 రెవెన్యూ రికార్డుల స్పష్టంగా ఇదంతా ఇనాం భూమి అని తెలియజేస్తున్న కొంతమంది బుకబ్జాదారులు వాటికి కొత్త నెంబర్ లోని చెబుతూ రెవెన్యూ వారిని, ప్రలోభ పెట్టి సదరు సర్వే నెంబరు భిన్నాలు చేసుకుని రీ సర్వేలో తారుమా రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అక్క రాజు వారి కండ్రిక గ్రామ రైతులు, జాయింట్ కలెక్టర్‌ని కోరారు.

## ధూపదీప నైవేద్యాలకు నిధులు విడుదల చేయండి



**నెల్లూరు, డిసెంబర్ 9 , ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని నవాబుపేటలో వెలసియున్న శ్రీ కృష్ణ ధర్మరాజుల దేవస్తానానికిధూపదీప నైవే ద్యాల కోసం నిధులను విడుదల చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి సోమవారం నగరం లోని సంతపేటలో ఉన్న మంత్రి క్యాంపు కార్యా లయంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్, నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం కార్యదర్శి కంచి జ్ఞానేంద్ర, ఆ దేవస్థాన మాజీ చైర్మన్ సాదా సాదా పొందాలిలు ఈ సందర్భంగా వారు కొన్ని విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకృష్ణ ధర్మరాజుల దేవస్థానం మా పూర్వీకల కాలం నుండి ధూపదీప నైవేద్యం, అర్చకులతో బ్రహ్మోత్సవాలు, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడేదని తెలిపారు. ప్రస్తుతం దేవస్థానం 2 ఎకరాల 72 సెంట్లు విస్తీర్ణమన్నారు. ఆ స్థలం కాలక్రమేణా ఆక్రమణలకు గురై దేవసానతనం ధూపదీప నైవేద్యం అర్చకులు లేని దేవస్థానంగా ఉందని మంత్రికి వివరించారు. నేడు కొన్ని నెలల నుండి దేవస్థానం తలుపులు తీయడం లేదని, దీపారాధన కూడా చేయడం లేదన్నారు. శ్రీ కృష్ణ ధర్మరాజుల దేవస్థాన పరిస్థితిని గమణించి దేవస్థానానికి ఆర్థిక వనరులు లేనందున దేవస్థాన ఆర్థిక వనరులు సమకూరేంత వరకు, అగ్నికుల క్షత్రియుల దేవస్థానాలు మూలపేటలో శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానం, సంతపేట ఆరణి కందప్ప మేస్త్రీ సత్రం, గూడూరు శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానం ద్వారా 30 వేల రూపాయలు దేవస్థానంకు డైవర్షన్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు చేసి, దేవస్థానంలో నిత్య దూప దీపనైవేద్యములు జరిపించేందుకు ఆయనరి వారు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన రామనారాయణరెడ్డి తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## డిసెంబర్ 15న ప్రమాణ స్వీకారం కార్యకర్తలందరూ తప్పకుండా రావాలి



**నెల్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తానని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. డిసెంబర్ 15న ప్రమాణ స్వీకారం చేయబోతున్నానని, నా కుటుంబ సభ్యుల్లాగా భావించే ప్రతి ఒక్క కార్యకర్త తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలన గురించి, కార్యకర్తలు అందించిన తోడ్పాటు, బాలకృష్ణ, సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన సహకారం వంటి వాటి గురించి వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సులతో రెండో సారి నుడా చైర్మన్ పదవి దక్కిందన్నారు. మంత్రి నారాయణ నాయకత్వంలో నుడా పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీ అరాచక పాలన సమయంలో తనకు కార్యకర్తలు ఎంతో అండగా ఉన్నారని, అక్రమ కేసులు బనాయించి తనను ఇబ్బంది పెట్టినా తానెక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. కోటంరెడ్డి కష్టపడి పని చేస్తున్నారంటూ సాక్షాత్తు చంద్రబాబునాయుడే బాలకృష్ణకు చెప్పడం తన జీవితంలో మరిచిపోలేని సంఘటనఅంటూ చెప్పుకొచ్చారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో కార్యకర్తలను కాపాడుకోవడం వల్లే పార్టీ తనను గుర్తించిందని, పార్టీ కోసం, కార్యకర్తల కోసం ఎంతదూరమైనా, పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 15న జరిగే ప్రమాణ స్వీకారానికి ప్రతి ఒక్కరూ హాజరై తనను ఆశీర్వదించాలని కోటంరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్స్, డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలంటూ నిరసన




**కందుకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** : ఆదాని అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని, గౌతం ఆదానిపై అమెరికా న్యాయస్థానంలో కేసు నమోదైనందున కేంద్ర ప్రభుత్వం గౌతం ఆదానిని వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పి.మాలకొండయ్య హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపిఐ నియోజకవర్గం కార్యదర్శి బూసి సురేష్‌బాబు, షేక్ హుస్సేన్, మురళి, ఉప్పుటూరి మాధవరావు, ఎండ్లూరి వీరాంజనేయ కుమార్, జడ సునీల్, నత్త రామారావు, కోటేశ్వరరావు, సీతారామయ్య, సుభాన్, దుర్గా ప్రసాద్, ఆనంద్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు వేగవంతం చేయాలి



**ఉదయగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన ఉదయగిరిలోని గొల్లపాలెంలో సోమవా రం మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రూ.100లు చెల్లించి పార్టీ సభ్యత్వం కార్డులు ప్రతి ఒక్కరూ చేయిం చుకోవాలని కోరారు. సభ్యత్వం కార్డు వలన ప్రతి ఒక్కరు చేయించుకోవాలని కోరారు. సభ్యత్వం కార్డు వలన కలిగే ప్రయోజనాలు ఆమె వారికి వివరించారు. కేవలం వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకుంటే రెండు సంవత్స రాల పాటు ఐదు లక్ష రూపాయలు ప్రమాద భీమా లభిస్తుందని ప్రతి ఒక్కరు ఈ ప్రమాద భీమా మీ కుటు ంబానికి భరోసాగా ఉంటుందని ఆమె కోరారు. మన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మన ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సభ్య త్వం చేయించుకోవాలని గతంలో ఉన్న పాత కార్డులను కూడా రెన్యువల్ చేయించుకోవాలని గొల్లపాలెంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సభ్యత్వాలను చేయించుకోవడానికి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మెట్ల లక్ష్మయ్య, ఈశ్వర్, పిచ్చయ్య, అంకయ్య, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# శేషయ్య రచించిన పుస్తకం ఆవిష్కరణ



**ఉదయగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన ఒంటేరు శేషయ్య రచించిన కోహ్ ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టమ్' అనే పుస్తకాన్ని రచించారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాం గణంలో జరిగిన టెంపుల్ 2024 జాతీయ సెమినార్‌లో వరినసటీ వీసీసీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఎం.భూపతి నాయుడు, ద్రావిడ వర్సిటీ వీసీఎం దొర స్వామి నాయుడు చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. రచయి త ఒంటేరు శేషయ్య కావలిలోని వీబీఆర్ విశ్వోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో గ్రంధాలయ బాండాగారి (లైబ్రేరియన్) గా విధులు నిర్వహిస్తున్నా రు.గ్రంధాలయాలను సమర్థవం తంగా నిర్వహిం చడంలో పుస్తకాలను డిజిటలైజేషన్ చేయడంలో ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడు తుందని రచయిత తెలిపారు.

# భేటీ బచావో.. భేటీ పడావోపై ప్రత్యేక కార్యక్రమం




**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు లోని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల ప్రాంగ ణంలో సోమ వారం మ హిళా సాధికా రత, బాలల అభివృద్ధిపై ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. హేనాసుజన్ సూచనల మేరకు విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థిని ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా చదువుకుంటే ఏ విధమైన ఉపయోగాలు వస్తాయో వారి వారి పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. బాలికలు చదువుకుంటే ఆ కుటుంబం పూర్తిగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బాలికలను తల్లి దండ్రులు తప్పక చదివించాలన్నారు. అదేవిధంగా బాల్యవివాహాలు చేయడం వలన అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా పెళ్లి వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రాథమిక దశ నుంచి బాలికలు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో వారికి ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే పరిస్థితి రాదన్నారు. ఏమైనా ఇతరుల వల్ల సమస్యలు ఏర్పడితే చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కి కాల్ చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. మంచి ఆహారం తీసుకుంటే భవిష్యత్తులో వారికి రక్తహీనత వంటి సమస్యలు తలెత్తే పరిస్థితి రాదన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు గీతా మాధురి, మాధవి, షమీమ్, సఖి వన్‌స్టాప్ సెంటర్ పారాలీగల్ ఎన్. ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ టి. కమల, కేస్ వర్కర్ జి. సాధన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధికలు పలు సూచనలు చేశారు.

## మేత పోరంబోకు బోకు భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లో రద్దు చేయాలి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని అక్కరాజువారికండ్రిక మేత పోరం బోకుభూములను కొంతమంది సర్వే నంబర్లు మార్చి వివిధ రకాల భిన్నాల నెంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని రైతులకు తీవ్ర అన్యాయం చేశారని అక్క రాదు వారి కండ్రిక గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజా పరిష్కార వేదిక ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు సుమారు 900 ఎకరాలు ఇనాం ద్వారా లబ్ధి పొంది సుమారు 400 కుటుంబాలు సాగు చేసుకోవడమే కాకుండా ఇతర అవసరాలు మేత పో రంబోకుగా వాడుకుంటున్నామన్నారు. పాత సర్వే నెంబర్లు 257, 260 ప్రకారం ఈ భూమి ఎంత ఈనా భూమిని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కొందరు రెవిన్యూ యంత్రాంగంతో కుమ్మక్కై దీని రికార్డు అంత తారుమారు చేసి వివిధ సర్వే నెంబర్లలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుని రైతులు ఈ రిజిస్ట్రేషన్లు చెల్లవని ఆందోళన చేస్తున్న పోలీస్ యంత్రాంగంతో దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. కావున తక్షణమే ఈ కుంభకోణంపై విచారణ జరిపి ఇందుకు సహకరించిన రెవిన్యూ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో పాటు భూ కబ్జాదారుల నుండి ఇనాం భూములకు రక్షణ కల్పించి రైతులకు ఉపాధికి గండి పడకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన అవగాహన సదస్సు




**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ,ఇంటర్నేషనల్ లేబర్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల స్టార్ట్ యువర్ భిజినెస్ శిక్షణ సదస్సు సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఎస్ఈవో షేక్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు నిరుద్యోగ యువతీ యువకులు , డ్వాక్రా మహిళలు వచ్చారని, ప్రస్తుతం సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వ్యాపారాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగిందన్నారు. ఇటువంటి అవగాహన సదస్సులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏడీఎస్‌టీ శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్‌లు పలు సూచనలు చేశారు.

## ఓటరు జాబితాలో అవకతవకలు సరి చేయండి



**కావలి, డిసెంబర్ 9 ప్రభాత వార్త :** బోగోలు మండల వైసీపీ నేతలు కావలి ఆర్డిఓ వంశీ కృష్ణను పార్టీ మండల కన్వీ నరు మద్ది బోయిన వీర రఘు యాదవ్ ఆధ్వర్యం లో సోమవారం కలవడం జరిగి ంది. ఈ సంద ర్భంగా బోగోలు చెరువు ఓట ర్ లిస్ట్ కు సం బంధించి అనేక అవకతవకలు ఉన్నాయని దీని విషయమై గతంలో బోగో లు తాసి ల్దార్, తదుపరి జిల్లా కలెక్టర్ కి అర్జీ ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని కావున ఎన్నికల సమయం సమీపిస్తున్న కారణంగా తక్షణమే వెంటనే చర్యలు తీసుకుని ఓటర్ లిస్టులో అవకతవకలు సరిదిద్దాలని కోరారు.దీనిపైన ఆర్డిఓ సానుకూలంగా స్పందించి పై విషయమై విచారించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మార్గశిర సోమవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రెండు ప్రాంతాల్లో ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసమైంది. ఈ మేరకు వీటి నిర్మాణ పనులు కోసం జిల్లా పరిషత్ నుంచి 10 లక్షల మేర నిధులు మంజూ రు అయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఈ ప్ర హరీగోడ ధ్వంసమైన రెండు ప్రాంతాలను పం చాయతీరాజ్ డీఈ మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ నిర్మాణ పనులు పొందిన కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. చేపట్టే నిర్మాణ పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలని ఈ సవందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం



**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాలలో లయ న్స్‌క్లబ్ మెంబర్ లయన్ బెల్లంకొండ లక్ష్మ య్య కుమార్తె డాక్టర్ మనీషా పుట్టినరోజు సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం, సెక్రటరీ పత్తిపాటి మస్తాన్‌బాబు, ట్రెజరర్ సరాబు నాగేశ్వ రరావు,బెల్లం కొండ లక్ష్మయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజ న్ పరిధిలోని ఐదు మండలాలకు సంబ ంధించి ప్రస్తుతం చేపడుతున్న నిర్మా ణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం తప్పనిసరిగా ఉండే లా ఆయా మండలాల ఏఈలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఈ శ్రీనివాసు లు అన్నారు. కోవూరులోని డీఈ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఐదు మండలాలకు సంబంధించిన ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు మండలాలకు సంబంధించిన 79 అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్ నిర్మాణానికి పనులు మంజూరు అయ్యాయని, ఆ నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా 46 అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచినీటి పైప్‌లైన్ కోసం నిధులు మంజూరు అయ్యాయని, చేపట్టే నిర్మాణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత ఏఈలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఈల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఏఈలు చైతన్య, జగదీష్, హరిత, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు రక్తదానం చేయడం ఎంతో గర్వకారణం

### కావలి ఆర్డీఓ వంశీకృష్ణ



**కావలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** : దివ్యాంగులు రక్తదానం చేయడం ఎంతో గర్వకారణమని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ అభినందించారు. కావలి రెడ్‌క్రాస్‌లో సోమవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కావలి రెడ్‌క్రాస్‌లో దివ్యాం గుల రక్తదాన శిబిరం జరిగింది. దివ్యాం గుల జాతీయహక్కులవేదిక జాతీయ ప్రధానకార్యదర్శి, కావలి దివ్యాంగు లకాలనీ అధ్యక్షుడు విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకటరావు ఆధ్వర్యంలో 119వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వంశీకృష్ణ మాట్లాడారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. మండవ వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఆర్డీఓ, డిఎస్పీ, తహశీల్దారు, మున్సిపల్ కమీషనర్‌లు తమ సమస్యలు తెలుసుకుంటూ అండగా ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు తల్లిబోయిన శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, గాలం మాలకొండయ్య, కోడూరు సోమయ్య, ప్రళయకావేరి రాజు, మరియమ్మ, బాషా, శంకర్, తదితరులు పాల్గొన్నారు. 50 మంది దివ్యాంగులు రక్తదానం చేశారు.

## పిహెచ్సిలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



**దగదర్తి ప్రభాతవార్త డిసెంబర్ 9** : దగదర్తి పిహెచ్సిలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు బిపి షుగర్ రక్త పరీక్షలు చేసినారు మందులు ఉచితంగా ఇచ్చినారు ఈ కార్య క్రమానికి డాక్టర్ అలేఖ్య గర్భిణి స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్తహీనత లేకు ండా పాలు పండ్లు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఎక్కువ తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా వర్కర్స్ హాస్పిటల్స్ సిబ్బంది ఉన్నారు

## ఆధార్ నమోదు కోసం పడిగాపులు



**విడవలూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** : సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉన్న ఆధార్ కేంద్రంలో నూతన ఆధార్ కార్డులు పొందడానికి మండలం నుండి ప్రజలు తాసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు. గిరిజనలు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులవుతారు. లబ్ధి పొందడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు అధికారులు సభల్లో ప్రసంగిస్తున్నారు. మండలంలో ఆధార్ కేంద్రం 1టి ఉండడంతో ప్రజలు అందరూ తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆధార్ నమోదు కోసం పడిగా తప్పడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఓట్టూరు గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు



**కావలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయితీ ఒట్టూరు గ్రామంలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న అక్రమ మద్యం విక్రయా లపై కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, పోలీసుసిబ్బంది సోమ వారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అప్పనగిరి పొట్టెయ్యవద్ద ఉన్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిని అదుపులోనికి తీసుకున్నారు. కావలి పిఅండ్ ఈయస్ఐ యం.దేవిక, కానిస్టేబుళ్లు దాడుల్లో పాల్గొన్నారు.

## భగవద్గీతనుమించిన గ్రంథంలేదు స్వామిని వేదాత్మానంద సరస్వతి



**కావలి, డిసెంబర్09 ప్రభాతవార్త :** మానవునికి అవసరమైన అన్ని ఆధ్యాత్మిక విషయాలు భగవద్గీతలో ఉన్నాయని, భగవద్గీతకు మించిన గ్రంథంలేదని హరిద్వార్‌కు చెందిన స్వామిని వేదాత్మానంద సరస్వతి తెలిపారు. కావలి పట్టణ రైల్వేరోడ్డులోని గీతామందిరంలో శ్రీ మద్ భగవద్గీత 5వ అధ్యాయంపై ప్రవచనాలు స్వామిని చేస్తున్నారు. స్వామిని వేదాత్మానంద సరస్వతి ఆధ్యాత్మిక ప్రసంగాలువిని మహిళలు తన్మయత్వంచెందారు. ప్రతిఒక్కరూ భగవద్గీతను పఠించాలన్నారు. మహిళలతో ఈ ప్రవచన కార్యక్రమం కిక్కిరిసింది. కావలి రైల్వేరోడ్డులోని శ్రీ మద్భగవద్గీత మందిరం అద్యక్షులు సోమిశెట్టి సుబ్బారావు, ఆదినారాయణలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## చెంచుగానిపాలెంలో సామాజిక భద్రతా పింఛన్ల తనిఖీ



**కావలిరూరల్, డిసెంబర్9 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామాన్ని జిల్లా పైలెట్ ప్రాజెక్ట్‌గాఎంపికచేయడం జరిగింది. సోమవారం ఈ గ్రామంలో జిల్లాలోని పదిమంది ఈఓపిఆర్‌డిలు, పదిమంది జూనియర్ అసిస్టెంట్లు, పదిమంది స్థానిక సచివాలయ సిబ్బంది మొత్తం 30మంది కలిసి ఒక్కొక్క టీమ్‌కు ముగ్గురు చొప్పున పదిటీమ్‌లు ఏర్పడి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి పింఛన్లను తనిఖీచేయడం జరిగింది. ఈ గ్రామంలో మొత్తం పింఛన్లు 396 ఉండగా అందులో 346 పింఛన్లను తనిఖీలు చేయడం జరిగింది. మిగిలిన 50 పింఛన్లను నేడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.

## పేదపిల్లలను ఆదుకుంటున్న దాతలను అభినందించిన గంధం



**కావలిరూరల్, డిసెంబర్9 ప్రభాతవార్త :** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ పర్యవేక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసరవస్తువులు, బియ్యం, ప్రతినెలా పోస్టాఫీసునందు నగదు జమచేస్తున్న పాస్‌పుస్తకాలను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరుజిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు పాల్గొని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదపిల్లలను సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, రాధ దంపతులకు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు డాక్టర్ కె.ఆనంద్‌కుమార్, డాక్టర్ టి.మాధవిలత దంపతులకు, డాక్టర్ పార్ధసారధిరాజు, డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ కె.ఝాన్సి దంపతులకు, డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ జాహ్నవికి యం.నితిన్‌కుమార్, అఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. పిల్లలందరూ మంచిగా చదువుకుని మీకు సహాయం చేస్తున్న దాతలకు, సంస్థకు మంచిపేరు తీసుకురావాలని తెలియచేశారు.

## ఎమ్మెల్యే సౌజన్యంతో పూడికతీత తువ్వార ప్రవీణ్ కుమార్



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గంలో రైతన్నలు బాగుంటే అంద´రూ బాగుంటారని వి పి ఆర్ కన్స్రక్షన్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సౌజన్యంతో పంట కాలువల పూడికతీత కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడవలూరు గ్రామంలో100 ఎకరాల సాగుకు అందించే కాంగ్రెస్ పంట కాలువ ఎన్నో ఏళ్ల నుండి పూడిపోయిన విషయాన్ని ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి వేగవంతంగా పూడికతీత పనులు ప్రారంభం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన కొనియాడారు. దీంతో రైతన్నలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ లేకపోవడంతో ప్రజావేదికకు అధికారులు డుమ్మా



**విడవలూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. సెలవు దినములు మినహాయించుకుని ప్రతి సోమవారం ప్రజా వేదిక కార్యక్రమం లో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కొంతమంది మండల అధికారులు విధులకు డుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది.ప్రజలు వివిధ రకాల సమస్యల తెలుపుటకు కొడవలూరు, విడవలూరు తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంకి వెళ్ళగా ఎంపీడీవోలు తాసిల్దార్ లు,ఏపీవో, ఎంఈఓ తప్ప మిగిలిన శాఖ అధికారులు లేకపోవడం గమనార్హం రాష్ట్ర ముఖ్య, ఉప మంత్రులు ప్రజలు సమస్యలు తెలుసుకోండి ప్రజా వేదికకు ప్రతి అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని అజెండా ఉండది. కానీ మండలాల శాఖ అధికారులు ధిక్కరించడం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అయితే సమస్యలు తెలియజేయడం వచ్చిన ప్రజలు అసంతృప్తి చెందుతూ వెనుతిరిగి వెళ్లిపోయారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం వైసీపీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, పోతిరెడ్డిపాలెం సర్పంచ్ శ్రీవాణిల ఏకైక కుమారుడు సుకుమార్‌రెడ్డి, శిరీషారెడ్డిల వివాహం ఇటీవల జరిగింది. ఈ మేరకు మాజీ మంత్రి , జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని సుబ్బారెడ్డి నివాసానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరిచలపతిరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పచ్చిపాల రాధాకృ ష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు గాజుల మల్లికార్జు రావు, ఉదయభాస్కర్, వెంకటరమణారెడ్డి, అల్లంరాజా, జానా గౌడ్, తదితరులు ఉన్నారు.

## పశువులు రోడ్లపై సంచరిస్తే తప్పనిసరిగా గోశాలకు తరలిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 9,ప్రభాతవార్త:**నెల్లూరు నగరప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పురపాలక పట్టణ శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ల ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెండు బృందాల స్థానిక మద్రాస్ బస్టాండ్, ఆర్.టి.సి. బస్టాండ్, బి.వి. నగర్, సంతపేట ప్రాంతాల్లో సంచరిస్తున్న 5 పశువులను కల్లూరుపల్లి గోశాలకు సోమవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్. మదన్ మోహన్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అర్ధరాత్రి పూట కూడా స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించి పశువుల సంచారంపై నిఘా ఉంచుతామని తెలిపారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక పెద్ద బజారు జంతు వధశాలను డాక్టర్ సందర్శించి నిబంధనలు పాటించాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. తెల్ల పశువులను వధించకూడదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధుల్లో తిరిగే పందులను వాటి యజమానుల ద్వారా పట్టించి వాటి స్వస్థలాలకు తరలించారు.జనావాసాల మధ్య పందులను వదలకూడదని వాటియజమానులకు తెలియజేశారు. నిబంధలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు జరపాలి



**నెల్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు జరిగేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశించారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎం హెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో మాతా శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో 2024 గత అక్టోబర్ నెలలో సంభవించిన 5 శిశు మరణాలకు గల కారణాలు లోపాలు గురించి క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని గురించి త్వరితగతిన నమోదు చేయాలని, అన్నీ రకాల పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి సదరు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకము లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకురాలు పూర్తి బాధ్యత అప్పగించాల్సిందిగా పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు ఇచ్చేలాగా, పిల్లలకు రక్తహీనత లేకుండా ఐరన్ సిరప్/ మాత్రలు తప్పనిసరిగా ఇచ్చేలాగా పర్యవేక్షించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగేలాగా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అర్హులైన ప్రతి గర్భిణీ స్త్రీకి మరియు బాలింతకు జేఎస్‌వై, జేఎస్ఎస్‌కే పథకాలు క్రింద లబ్ది చేకూరేలా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని డీఎంహెచ్ఓ ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్తహీనత వలన, సకాలంలో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రొఫెసర్స్(గైనిక్) జీజీహెచ్ డాక్టర్ స్వర్ణముఖి, డాక్టర్ భవాని, జనరల్ మెడిసిన్ డాక్టర్ శోభారాణి, పీఓ డాక్టర్ పీఎల్ దయాకర్, జీజీహెచ్ పిడియాట్రిషన్స్ డాక్టర్ చందన్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్, డెమో కనకరత్నం, డీపీహెచ్ఎన్ఓ జి.మంజుల, ఏఎస్ఓ రమేష్, సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య శ్రీనివాసరావుకు విశిష్ట పరిశోధకుడు పురస్కారం




**కావలిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త** విక్రమసింహపురి యూనివర్సిటీ కావలి పి.జి కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్‌కు శాఖాధిపతిగా ఉన్న ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు విశిష్ట పరిశోధకుడు పురస్కారాన్ని చెన్నైలోని గ్రీన్‌పార్క్ హోటల్‌నందు వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌వారు నిర్వహించి 10వవార్షిక రీసెర్చ్‌మీట్‌లో అందుకోవడం జరిగింది. ఈయన గతంలో వియస్‌యు కావలి పి.జి సెంటర్ స్పెషల్ ఆఫీసర్‌గా, కళాశాల ప్రిన్సిపాల్‌గా, యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డీన్‌గా, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా పనిచేయడం జరిగింది. 30సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం కలిగి 14 పుస్తకాలను ముద్రించడం జరిగింది. 41వ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో తన పరిశోధనాపత్రాలుకూడా ముద్రించబడ్డాయి. 3 జాతీయ సెమినార్లు నిర్వహించి 2 రిసెర్చ్‌ప్రాజెక్ట్‌లు పూర్తిచేయడం జరిగింది. వీరి పర్యవేక్షణలో అనేకమంది పరిశోధనలు చేశారు, చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన కామర్స్ హెడ్‌గా, బిఓయస్ ఛైర్మన్‌గా, వియస్‌యు టూరిజం మేనేజ్‌మెంట్ విభాగానికి ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. అనేక విశ్వవిద్యాలయాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్‌లో బిఓయస్ మెంబర్‌గా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్య చిలుమూరి శ్రీనివాసరావు అని అభినందించడం జరిగింది.

## కావలిలో శ్రీ ప్రత్యంగిరా దేవత ఆలయాన్ని నిర్మిస్తాం..!

### తాంత్రికపీఠం పీఠాధిపతి కొమండూరి శేషాచార్యులు..!!





**కావలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శ్రీ ప్రత్యంగిరా దేవీమాత ఆలయాన్ని ఏడాదిలోపు నిర్మిస్తామని కేరళ తంత్రం శ్రీ కృత్యకృతంగిరా తాంత్రిక పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కొమండూరి శేషాచార్యులు తెలిపారు. కావలి పట్టణం ముసునూరులోని హనుమత్‌క్షేత్రంలో ఈ నెల 8వతేదీ నుంచి 10వ తేదీవరకు తాంత్రికంలో ప్రత్యంగిరా వారాహిదేవి హోమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ హోమకార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని పీఠాధిపతివారి ఆశీస్సులతో తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి కొమండూరి శేషాచార్యులు భక్తులకు అభిభాషణం చేశారు. 108 ప్రాంతాలలో నిర్వహించే శ్రీ ప్రత్యంగిరా వారాహిదేవి హోమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా కావలి ప్రాంతంలో నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. హోమపూజల్లో పాల్గొన్న భక్తులకు శత్రువులనుండి విముక్తి కలిగిస్తుందన్నారు. అలాగే ఎటువంటి భూసమస్యలు ఉన్నా పరిష్కారంచూపే అపురూపమైన, మహిమాన్వితమైనా మాత వారాహిదేవి అన్నారు. శత్రువులు చేసే చెడుప్రయోగాలను తిప్పికొట్టి ఏ కష్టమైనా దరిచేరకుండా కాపాడే దేవత ప్రత్యంగిరా మాత అన్నారు. రాత్రి తంత్రహోమాలు 11:30 గంటలకు ముగుస్తాయన్నారు. 10వతేదీ ఉదయం 7:15 నిముషాలకు పంచామృత అభిషేకం, భద్రకాళీహోమాలు, రుద్రప్రత్యంగిరా హోమాలు నిర్వహిసుస్తున్నట్లు తెలిపారు. హోమాల్లో పాల్గొనే భక్తులకు మీ సంకల్పాలు ఏమైనా 8 సంకల్పాలను నెరవేర్చే దేవతగా ప్రత్యంగిరా దేవి కాపాడుతుందన్నారు. ప్రత్యంగిరా దేవి మీ చెంతనుండి శత్రువును బక్షించేదేవతగా కష్టాలు దరిచేరనీయని దేవతగా అమ్మ అభయమిస్తుందన్నారు.హనుమాన్‌క్షేత్ర వ్యవస్థాపకులు వేదగిరి సూర్యనారాయణాచార్యులు, నిర్వాహకులు ఇంటూరి రమణయ్య, పొట్టి పాళెం సుధీర్, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కోళ్లకు నష్ట పరిహారం మరి ఇంత దారుణమా..

### -నేటికీ అందని నష్టపరిహారం



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాత వార్త :** రెండేళ్ల క్రితం దేశాన్ని గడగడలాడించిన కరోనామహ మ్మారినుంచి ప్రజలు ఇప్పుడి ప్పుడే కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మరలా కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడంతో జిల్లాలో ఈ వ్యాధి కలకలం సంచలనం కలిగి స్తుంది. జిల్లాలోని పొదలకూరు మండలం చాట్లగొట్ల, కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి కారణంగా అధిక సంఖ్యలో కోళ్లు మృతిచెందడం, భోపాల్‌కు ఈ మృతికి గల కారణాలు శాంపిల్ పంప డంతో అక్కడ ఈ కోళ్లకుగల వ్యాధినిర్ధారణ అయింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ వ్యాధిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి ఈ వ్యాధికారణంగా మృతిచెందిన గ్రామాల్లో 3నెలల పాటుచికెన్‌అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు కూడా ఇచ్చారు.

**కోళ్లకు నష్ట పరిహారం మరి ఇంత దారుణమా..** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి రావడం విధితమే. ఇటువంటి పరిస్థితుల్లో పశు సంవర్ధక శాఖ ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రాపిడ్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. పశు వైద్యులు, పశు సహాయకులు పీపీబీ కిట్లు ధరించి 222 పెద్ద కోళ్లు, 148 చిన్న కోళ్లను కోళ్ల యాజమానుల నుంచి లాక్కుని , గోనె సంచుల్లో కుక్కి పెదనద గొయ్యి తీసి అందులో పడవేసి క్రిమిసంహారక మందులు చల్లి ఆ గుంటను పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఈ కోళ్లను పెంచుతున్న యాజామానులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. తాము పెంచుకుంటున్న కోళ్లు వందల నుంచి వేలాది రూపాయల ధర పలికే పరిస్థితి ఉందని, కానీ పశు సంవర్ధక శాఖ అధికారులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధర పెద్ద కోళ్లకు 90 రూపాయలు, చిన్న కోళ్లకు 20 రూపాయలు, బాతులకు 130 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ ధర రోజూ తాము కోడికి పెట్టే దాణా కూడా రాదని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పున రాలోచించి లక్షణంగా ఉన్న తమ కోళ్లను పశు సంవర్ధక శాఖ వైద్యులు ఇంటిలో నుం చి లాక్కుని వచ్చి మెడ పిసికి చంపేశారని, ఇది తమకెంతో బాధ కలిగించిందన్నారు. కనీసం నష్టపరిహారం అయినా తమకు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు ఆవేదన చెందుతున్నారు. ఈకోళ్ల యాజమానులు తమకు నష్టపరిహారం పెంచాలని ఆవేదన చెందుతున్నారని, ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

**నేటికీ అందని నష్టపరిహారం గుమ్మలదిబ్బలో** ఈ బర్డ్‌ఫ్లూ వ్యాధి రావడం , దీనికి సంబంధించి 222 పెద్ద కోళ్లు, 148 చిన్న కోళ్లను కోళ్ల యజమానుల నుంచి లాక్కుని వాటిని సంచుల్లో కుక్కి గుంటలో పూడ్చి వేసేశారు. అయితే ఈ పరిస్థితి జరిగి 9 నెలలు కావస్తున్నా ఇంతవరకు సంబంధిత కోళ్ల యజమానులకు ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా నష్టపరిహారం రాకపోవడం గమనార్హం. ఒక్కో కోడి వేలల్లో ఉండగా.. పశు సంవర్ధక శాఖ మాత్రం పెద్ద కోడికి రూ. 90, చిన్న కోడికి రూ. 20 , బాతులకు రూ.130 ఇస్తామని చెప్పడం జరిగింది. అయితే దీనికి సంబంధిత కోళ్ల యాజమానులు ఒప్పుకున్న దాఖలాలు లేవు. కానీ నేటికీ ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం గమనార్హం. ఈ విషయమై పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌ను ప్రభాతవార్త వివరగా కోరగా.. బ్యాంకులో ఏర్పడిన చిన్న సమస్య కారణంగా నిధులురాలేదని, వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ నాయుడు



**కావలిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరి జయచంద్రనాయుడు అన్న జనార్ధన్‌నాయుడు, అనసూయ దంపతుల కుమారుడు కళ్యాణ్, కోడలు రమ్య రిసెప్షన్ వేడుకలు జలదంకి మండలం జమ్మలపాలెంవద్దగల యస్‌వీఆర్ కళ్యాణమండపంనందు జరిగిన సందర్భంగా కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రజావైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## రేషన్‌బియ్యం తరలించేవారిపై కఠినచట్టాలు పెట్టాలి..!

### ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో నిరసన నినాదాల ప్రదర్శన



**కావలి, డిసెంబర్9 ప్రభాతవార్త** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నవారిపై కఠినచట్టాలు పెట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యస్.మల్లి మాట్లాడారు. జిల్లాలో కావలి కేంద్రంగా రేషన్ బియ్యాన్ని పెద్దపెద్ద రైస్‌మిల్లుల్లో పాలిష్ పడుతున్నారన్నారు. ఈ రైస్ మిల్లర్లు కొందరు చుట్టుపక్కల నాలుగు నియోజకవర్గాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి ఆ బియ్యాన్ని లారీలద్వారా కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్నారన్నారు. ఈ బియ్యానికి ఇతర దేశాలలో మంచి గిరాకీ ఉందన్నారు. అక్కడ కిలో 100రూపాయలదాకా ధర పలుకుతుందన్నారు. ఇక్కడి అక్రమదారులు ఎర్రచందనం దొంగిలించినట్లుగా సివిల్ సప్లైస్ డిప్యూటి తహశీల్దార్, కొందరు డీలర్లు బియ్యం అక్రమదారులతో ములాఖత్ అయ్యి రేషన్‌బియ్యం బస్తాలను లారీల్లో తరలించి కోట్లాదిరూపాయలు గడిస్తున్నారన్నారు. పట్టుకుని సీజ్‌చేసిన వాహనాలను మళ్లీ ఇవ్వకుండా చేయాలన్నారు. కఠిన చట్టాలను ప్రయోగిస్తేతప్ప అక్రమ బియ్యం తరలింపుకు కళ్లెంవేసినట్లు అవుతుందన్నారు. ఏ మిల్లులో రేషన్ బియ్యం దొరికితే ఆ మిల్లును జప్తుచేయాలన్నారు. అధికారులు తరచుగా మిల్లులపై దాడులు చేయాలన్నారు. అక్రమ రేషన్ బియ్యంను నల్లబజారుకు తరలించకుండా ఉండేలా కఠినచట్టాలు ప్రయోగిస్తే తప్ప ఈ దందా ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ఆలూరి బ్రహ్మయ్య, కందిపట్ల రామదాసు, చెరుకూరి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## విప్పల మురళీకి న్యాయం చేసే వరకు పోరాడతాం

### : గునుకుల కిషోర్



**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని వవ్వేరు గ్రామంలో ఇటీవల పొలం విషయంలో గడ్డి మందు త్రాగి ఆత్మహత్యకు పాలుపడిన విప్పల మురళీని జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ,గునుకుల కిషోర్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిలాల్లో ఎవ్వరైనా దురాక్రమణలకు పాడుపడితే సహించేది లేదని హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకుడు విప్పల మురళీ స్థలాన్ని కొందరు ఆక్రమించారన్నారు.అయితే దీనిపై గతప్రభుత్వ హయాంలో ఎన్ని సార్లు అధికారుల వద్దకు వెళ్లి న్యాయం చేయాలని కోరినా అధికారులపై బత్తిడి రావడంతో మురళీ క్షోభకు గురయ్యారని తెలిపారు. దీంతో వారం క్రితం ఆయన గడ్డిమందు త్రాగి ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అవినీతి రహిత పాలన చేయాలని సూచిస్తుంటే ఇక్కడ అందుకు భిన్నంగా ప్రవర్తిచండం సరికాదని అన్నారు.ఈ విషయమై స్థానిక తహసిల్దారుతో కూడా మాట్లాడామన్నారు. వారికి త్వరితగతిన న్యాయం చేస్తారని ఆయన హామి ఇచ్చారని చెప్పారు. దురాక్రమణలకు పాలుపడితే జనసేన ఉండి పోరాటం చేసి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వైసిపిని వీడి టిడిపిలో చేరిన పెమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి



**ముత్తుకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం మామిడిపూడికి చెందిన సీనియర్ నాయకులైన పెమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పెమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వెరిఫికేషన్ టీం లు నియామకం



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం , సామాజిక పింఛన్ల యొక్క వాస్తవిక అర్హత కలిగిఉన్నారో లేదో తెలుసుకోరుటకు రాష్ట్రస్థాయి లో ప్రతి జిల్లాలో ఒక సచివాలయం పరిధిలో వెరిఫికేషన్ చేయమని వెరిఫికేషన్ కొరకు వెరిఫికేషన్ టీమ్లను నియమించి పదవ తేదీ లోపల ప్రత్యేకంగా ఇచ్చిన పెన్షన్ యాప్ లో నమోదు చేయమని తెలిపారు ఈ ప్రకారం రాష్ట్రస్థాయిలో నియమించిన కావలి మండలంలోని చెంచువారిపాలెం సచివాలయంపరిధిలో 396 పింఛన్లను వెరిఫికేషన్ చేయుటకు టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది ,40 పింఛన్లు చొప్పున 10 టీంలను కావలి డివిజన్ డిఎల్డిఓ ఆధ్వర్యంలో టీములు వేయగా పింఛన్లు వెరిఫికేషన్ చేసి పెన్షన్‌యాప్ లో వాస్తవ అర్హతను నమోదు చేయడంజరిగింది అని డిఆర్డిఏ పిడి నాగరాజుకుమారి ఒ ప్రకటనలో తెలిపారు.

## కాంట్రాక్టు వాహనం కోసం దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పెద్దాసుపత్రి ఆవరణంలోని బాల భవిత కేంద్రం నెల్లూరు నందు పేషెంట్లను రవాణా చేసేందుకు హైరింగ్ (కాంట్రాక్టు) వాహనం అవసరమై ఉందని డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది నుంచి 16 వరకు వాహనంలో సీట్లు ఉండాలన్నారు. అలాంటి వాహనానికి నెలకు రూ.70వేలు చెల్లిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం బాల భవిత కేంద్రం మేనేజర్ ను సంప్రదించాలని కోరారు.

## రాష్ట్రీయ బాలల ఆరోగ్య సురక్ష కార్యక్రమం తనిఖీ



**ఉదయగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి దళిత వాడలోని అంగన్‌వాడీ సెంటర్లో రాష్ట్రీయ బాలల ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పీహెచ్‌సీ ఈ కలసపాటి వెంకట సుబ్బయ్య తనిఖీ చేశారు. ఆయన ఈ సం దర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్నారికి కార్డులో సూచించిన విధంగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పుట్టుకతో వచేనచ ఆరోగ్య సమస్యలను గుర్తించాలని సూచించారు.

## ఎరువుల పురుగు మందుల దుకాణాలు తనిఖీ



**సైదాపురం,డిసెంబర్ 9, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఇంటర్నెల్ స్క్వాడ్ పొదలకూరు ఏడీఏ శివనాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు, స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్‌లను పరిశీలించారు. జీరో ఫారం లేని స్టాక్‌కు సంబంధించి సుమారు 300 ఎరువుల బస్తాలను గుర్తించి స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందని శివనాయక్ తెలిపారు. నాణ్యత గల ఎరువులను, పురుగు మందులను రైతులకు ఇవ్వాలని, అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దుకాణ దారులకు ఏడీఏ శివనాయక్ హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల ప్రయోజనాలపై దరఖాస్తులు స్వీకరణ




**సైదాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సంయుక్త ప్రాంతీయ కేంద్రం(సీఆర్సీ) నెల్లూరు వారి ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ పురుషోత్తం శివ కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల వృద్ధుల ప్రయోజనాలపై ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులు సుమారు 134 మంది హాజరు కావడం జరిగిందని తెలిపారు. వీరిలో 90మందికి బ్యాటరీ సైకిళ్లు(ట్రై), 26 మందికి హియరింగ్ మిషన్లు, 14 మంది బ్యాటరీ వీల్‌చైర్స్, నలుగురికి వైట్‌కేన్ సిక్స్‌ను పది రోజుల్లో అందించడం జరుగుతుందని తెలిపారు. వీటికి సంబంధించి సంబంధితుల నుండి అవసరమై డాక్యూమెంట్లను తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అడియాలజిస్టు శ్రీకాంత్, ట్రైనింగ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం



**సైదాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహశీల్దార్ ఈ.రమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని గులించర్ల గ్రామ పంచాయతీలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై ఆమె గ్రామస్తుల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేత పోరంబోకు , అటవీ భూముల దున్నకాన్ని అడ్డుకున్న రైతులు



**బిట్రగుంట డిసెంబర్ 9 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని అక్కరాజువారికంద్రిక మేత పోరంబోకు,అటవీ భూములను సోమవారం కొంతమంది ట్రాక్టర్లతో భూములులోకి దిగి దున్నకాలు చేపడుతుంటే రైతులు అడ్డుకొన్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాలోకివెళితే గ్రామస్తుల కథనం మేరకు కొన్ని సంవత్సరాలనుండి సుమారు 900 ఎకరాలు ఇనాంభూములు ద్వారా లబ్ధి పొంది సుమారు 400 కుటుంబాలు సాగు చేసుకోవడమే కాకుండా ఇతర అవసరాలు మేత పో రంబోకుగా వాడుకుంటున్నామన్నారు. పాత సర్వే నెంబర్లు 257, 260 ప్రకారం ఈ భూమి ఎంత ఈనామ్ భూమిఅని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కొందరు రెవిన్యూ యంత్రాంగంతో కుమ్మక్కై దీని రికార్డు అంత తారుమారు చేసి వివిధ సర్వే నెంబర్లలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుని రైతులు ఈ రిజిస్ట్రేషన్లు చెల్లవని ఆందోళన చేస్తున్న దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. కావున తక్షణమే ఈ కుంభకోణంపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తెచ్చి బుకబ్జాదారుల నుండి అటవీ, ఈనాం భూములను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో రెవిన్యూ యంత్రంగాం స్పందిచకపోతే శాంతిభద్రతలకు తీవ్రవిఘాతం కలిగే అవకాశం ఉంది.

## జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి ప్రియకు వీడ్కోలు



**పొదలకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విరువూరు పొదలకూరు మండలం నందు జూనియర్ అసిస్టెంట్‌గా ఐదు సంవత్సరములు సేవలను అందించి బదిలీపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విడవలూరు మండలం వెళ్లిన లక్ష్మిప్రియని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విరువురు నందు ఘనంగా సన్మానించడం జరిగినది. ఇందులో వారి సేవలను గుర్తించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పద్మజా, ఉపాధ్యాయులు, స్టాఫ్ సెక్రటరీ వి. చలపతి రావు వారిని కొనియాడారు. ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సమావేశాన్ని ఘనంగా జయప్రదం చేశారు. బదిలీపై వెళ్లిన పీవీ లక్ష్మి ప్రియా పాఠశాలల సిబ్బందికి భోజనాలువిద్యార్థులకు స్వీట్లు ఏర్పాటు చేసి తన అభిమానాన్ని తెలియజేసుకున్నారు.